విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆదివారం 10, డిసెంబరు 2023 4 పేజీలు

వరద బాధిత రైతులను ఆదుకోవాలి

ప్రభుత్వానికి ఏపీ రైతు సంఘం నెల్లూరు జిల్లాశాఖ డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:వరద బీభత్సంవల్ల రైతులు,చేనేత కార్మికులు సామాన్య ప్రజలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కన్వీనర్ షానవాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సంతపేట లోని సిపిఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్ష బీభత్సం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు చేతికి అందాల్సిన పంట వరద వల్ల నీటి ప్రవాహంలో కొట్టుకో పోయింది దేశానికి అన్నం పెట్టే రైతన్న ఇవాళ కష్టాలు పాలయ్యారు ఇ విపత్తును జాతీయ విపత్తుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిగణలోకి తీసుకోవాలన్నారు. వెంటనే రైతులకు, చేనేత కార్మికులకు వరద బీభత్సం వల్ల నష్టపోయిన సామాన్య ప్రజలకు అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలి లేనిపక్షంలో రైతు సంఘాలుగా పోరాటం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐనగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్, గోపాల్, పముజుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

సోమేశ్వరాలయ పూర్వ వైభవానికి కృషి : ఎమ్మెల్యే మేకపాటి

విశాలాంధ్రబ్యూరో నెల్లూరు:చారిత్రక ప్రసిద్దిగాంచిన సోమశిలలోని సోమేశ్వరాలయ పూర్వ వైభవం వచ్చేలా నిర్మాణ పనులు చేపట్టాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి జిల్లా దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో జిల్లా దేవాదాయశాఖ అధికారులు, అనంతసాగరం మండల నాయకులతో కలసి నిర్మాణ విషయమై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో ప్రాచీన చరిత్ర కలిగి ప్రసిద్దిగాంచిన సోమేశ్వరాలయం 2020వ సంవత్సరంలో నివర్ తుఫాను కారణంగా వచ్చిన వరదలతో కూలిపోయిందన్నారు. ఆలయ పునర్నిర్మాణం కోసం రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో దేవాదాయ ధర్మాదాయశాఖద్వారా రూ.కోటి నిధులువిడుదల చేశారని తెలిపారు. అలాగే దాతల సహకారంతో కామన్గుడ్ ఫండ్ కింద 50లక్షలు కలిసి మొత్తం రూ.1.50 కోట్లతో ఆలయాన్ని పునర్మించే పనులు చేపడుతున్నట్లు వివరించారు.చెంతనే సోమశిల జలాశయం ఉండథంతో భక్తులతో పాటు పర్యాటకులు ఈ ఆలయానికి వస్తుంటారని తెలిపారు. ప్రముఖ శైవక్షేత్రంగా ప్రఖ్యాతి గాంచిన ఆలయ నిర్మాణం ఆధ్యాత్మికత విరాజిల్లే విధంగా సాగాలని సూచించారు. దేవాలయ నిర్మాణం త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేసే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 14వ తేది ఉదయం 9.00 గంటలకు ఆలయ పునర్మిణానికి శంఖుస్థాపన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మేకపాటి పేర్కొన్నారు.

తుఫానుతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు..

ప్రభుత్వం సిద్ధం : మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెల్లడి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:తుఫాను వల్ల నష్టపోయిన ప్రతి ఒక్క రైతును ఉదారంగా ఆదుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు.శనివారం తోటపల్లి గూడూరు మండలం అనంత పురం గ్రామంలో తుపానుకు దెబ్బతిన్న రొయ్యల కుంటలను పరిశీలించిన మంత్రికాకాణిరైతులతో,అధికారులతో మాట్లా డారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో నాలుగు మండలాలు తుఫానుకుతీవ్రంగాప్రభావితమయ్యాయని, నష్టపోయిన వ్యవ సాయ, ఉద్యానవన రైతులే కాకుండా రొయ్యల సాగు చేస్తున్న రైతులందరికీ నష్టపరిహారం అందజేస్తామన్నారు. తుఫాను వల్ల నష్టపోయిన రైతుల పట్ల ప్రభుత్వం ఉదారంగా వ్యవహరిస్తుం దన్నారు. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడుఎన్డి ఆర్ఎఫ్వి ధానాలమేరకునష్టపరిహారం చెల్లిస్తుంటారని, ముఖ్యమంత్రి ఆదే శాల మేరకు ఆయా విధానా లను కూడా సడలించి, నష్టపరిహార ధరలను పెంచి రైతులకు మేలు చేకూర్చే విధంగా చర్యలు తీసు కుంటున్నామన్నారు. ఆ వ్యత్యాసాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. దెబ్బ తిన్న పంట నష్టాన్ని పూర్తి స్థాయిలో లెక్కించుటకు ఎన్యూ మరేషన్ తొందర్లోనే ప్రారంభమవు తుందన్నారు. వరి నారుమడి దెబ్బతిన్న రైతులకు 80 శాతం సబ్సిడీతో మేలు రకం విత్తనాలు అందిస్తామన్నారు. ఇందుకోసం ఒరిస్సా రాష్ట్రం నుండి ఇప్పటికే 500 టన్నులసేకరించామని, మరికొద్ది రోజుల్లో మరో500 టన్నులు తెప్పించుటకుఅన్ని చర్యలు తీసుకుంటున్నా మన్నారు.ఆక్వా రంగంలో జరిగిన నష్టాన్ని అంచనాలు తయారు చేసి ఆక్వా రైతులను కూడా ఆదు కుంటామన్నారు.ప్రస్తుత ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండాఅన్నిరకాలచర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా సర్వేపల్లి నియోజవర్గంలో అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీటి సౌకర్యం వంటి మౌలిక వసతులు పెద్ద ఎత్తున కల్పించినందువల్ల, భారీగా విరుచుకుపడినతుఫాన్లో సైతంప్రజలు ఇళ్లలోనే భద్రంగా ఉండగలిగారన్నారు.ఎవరినీ సహాయ పునరావాసా కేంద్రాలకు తరలించాల్సిన ఆవశ్యకత కలగలేదన్నారు.ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

పశువుల గుంటలను ఆక్రమించినా పట్టించుకోని ఎమ్మెల్యే మనిషా? పశువునా?

– సిపిఐ జిల్లా కార్యదర్శి దామ అంకయ్య, బలిజేపల్లి వెంకటేశ్వర్లు ఆగ్రహం

విశాలాంధ్ర - కావలి : పట్టణంలో పశువుల గుంటలు సైతం వదలకుండా ఆక్రమించి లేఔట్లు వేస్తుంటే చూస్తూ భాగస్వామ్యం అయిన ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మనిషా? లేక పశువా? అని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, జిల్లా రైతు సంఘం నాయ కులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు తీవ్ర ఆరోపణలు చేశారు. శనివారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ తీవ్రతకు జిల్లాలో రైతాంగం తీవ్రస్థాయిలో నష్టపోయిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ముఖ్యంగా చేనేత రంగం తీవ్రస్థాయిలో నష్టపోయిందని వారిని ఆదుకోవా లని సూచించారు. తుఫాన్ ప్రభావంతో వెంకటగిరి, నెల్లూరులో చేనేత కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారన్నారు. అలానే మిర్చి, పొగాకు, అరటి తోట, పలు రకాల మెట్ట ప్రాంత రైతులు కూడా తీవ్ర నష్టాలకు గురయ్యారని వారికి ప్రభుత్వం నష్టపరిహారం అందించా లని డిమాండ్ చేశారు. ఒక పక్క వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, రైతుల కూలీలు, పురుగు మందుల ధరలు పెరిగి వ్యవసాయం తీవ్ర ఇబ్బందులలో ఉందని, రైతులకు విత్తనాలను ప్రభుత్వం సరఫరా చేసి వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఈ జిల్లాలో ఉన్నా కూడా రైతులకు చేసింది ఏమీ లేదన్నారు. అలానే గత నాలుగు సంవత్సరాలుగా కాలువలలో పూడిక తీయక చెట్లు పెరిగి వాటర్ సమస్య ఉన్నా ఇంతకాలం పట్టించు కోకపోవడం దారుణమన్నారు. అలానే నష్టపోయిన పొగాకు, అరటి, మిర్చి రైతుల్ని ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిస్థాయిలో విస్మరించిందని తెలిపారు. సోమశిల జలాలను కూడా డెల్టా ప్రాంతానికే కాకుండా నాన్ డెల్టా ప్రాంతానికి కూడా నీటిని అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. నష్టపోయిన రైతులు పంట వివరాలను ప్రభుత్వం శ్వేత పత్రం ద్వారా విడుదల చేయాలని కోరారు. లేనియెడల సోమవారం జిల్లా కలెక్టర్ ని కలిసి రైతుల ఆదుకోవాలని కోరుతామని తెలిపారు. కావలి పట్టణంలో పంట కాలు వలను సైతం పూడ్చేచేసి లే అవుట్ లు వేసి కింద రైతు లకు నీరు పోనీయకుండా చేస్తుంటే ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే, ఆర్డీవో మున్సిపల్ కమిషనర్ ,ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కావలి నియోజ కవర్గ కార్యదర్శి కొప్పర్తి నాగరాజు, సిపిఐ సీనియర్ నాయకులు దమ్ము దర్గా బాబు పాల్గొన్నారు.

చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం :మాజీమంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్:చంద్ర బాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవు తుందని మాజీ మంత్రి, నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ నారాయణ పేర్కొ న్నారు. శనివారం 47, 48, 49, 50 డివిజన్ల టిడిపి కార్యాలయంలో ఓటర్ల జాబితాలపై ఆయన సమీక్ష నిర్వ హించారు. టిడిపి జనసేన కలయికతో 2024లో విజయం సాధించడం ఖాయ మని ధీమా వ్యక్తం చేశారు. ఎవరికి ఎక్కడ ఇబ్బంది కలిగిన వారికి టిడిపి అండగా నిలుస్తుందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ తాళ్లపాక అనురాధ, తెలుగు మహిళ నగర అధ్యక్షురాలు కప్పిర రేవతి, ఆయా డివిజన్ల ఇంచార్జిలు, బిఎల్ఏలు బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

పట్టాల కోసం రైతన్నల ఆందోళన

వికసిత్ భారత్‌లో వెలుగులోకి రైతు సమస్యలు

విశాలాంధ్ర-జలదంకి: దేవుడు వరమిచ్చినా పూజా రులు అడ్డం వచ్చినట్లుగా చోడవరం గ్రామ రైతుల పరిస్థితి తయారయింది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా రైతన్నల కోసం ప్రవేశపెట్టిన జగనన్న భుహక్కు భూ రక్ష పథకం చోడవరంలో అభాసు పాల యింది. ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆర్డిఓ సీనా నాయక్, వైఎస్ఆర్సిపి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డిలు పట్టాల పంపిణీ కార్యక్రమం చేసి పది రోజులైనా చోడవరం రైతన్నలకు ఇంకా పట్టాలు అందకపోవడం రైతులు రోడ్డెక్కే పరిస్థితికి దారితీసింది. వివరాల్లోకి వెళితే నవంబర్ 30వ తేదీన మండల కేంద్రమైన జలదంకిలో మండల స్థాయిలో 20 సంవత్సరాల ముందు నుంచి అసైన్మెంట్ పొలాలు సాగుబాటు చేసు కుంటున్న రైతులకు పూర్తి స్థాయి హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా

2లో

పట్టాల కోసం రైతన్నల ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

పలు గ్రామాలలోని కొందరికి మాత్రమే ఆర్డిఓ మేకపాటిల చేతుల మీదగా రైతులకు పట్టాలను అందజేస్తూ, మిగిలిన పట్టాలని ఆయా గ్రామాల వీఆర్వోలు రైతులకు అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే చోడవరంలో తమకు పట్టాలు విఆర్ఓ ఇవ్వడం లేదంటూ పక్షపాతం వహిస్తున్నారంటూ రైతులు కావలి ఆర్డిఓ, జలదంకి తాసిల్దార్ ల దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో విఆర్ఓ ను బదిలీ చేస్తూ నూతన విఆర్ఓ గా మాలకొండయ్యను నియమించారు. అయినా కూడా తమకు పట్టాలు అందకపోవడంతో రైతన్నలు వికసిత్ భారత్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ విషయంపై ఎంపీడీవో సింగయ్య వీఆర్వో మాలకొండయ్యను వివరణ కోరగా సోమవారానికల్లా రైతన్నలకు పట్టాలు ఇస్తామని హామీ ఇవ్వడంతో రైతన్నలు ఆందోళన విరమించారు. వైయస్సార్సీపి నాయకులు వల్లంరెడ్డి నర్సారెడ్డి మాట్లాడుతూ పాత విఆర్ఓ వద్ద నుంచి రికార్డులు పట్టాలు త్వరితగతిన తీసుకొని, సచివాలయంలో అందరి సమక్షంలో రైతన్నలకు పట్టాలు అందించాలని వీఆర్వో మాల కొండయ్యకు సూచించారు. ఈ విషయంపై రెవెన్యూ ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2023ను రద్దు చేసే వరకు పోరాటం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ఏ చట్టమైన ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలి కానీ ఇబ్బందికరంగా ఉండకూడదని కందుకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మామిడాల మల్లికార్జున అన్నారు. ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల యజమాన్య చట్టాన్ని ,ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2023ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కందుకూరు బార్ అసోసియేషన్ సభ్యులు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ చట్టం ప్రజలలో అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. సోమవారం నుంచి కార్యచరణ చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఇందులో భాగంగా స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను కలిసి వినతి పత్రాలు అందించి చట్టాన్ని రద్దు చేసెలా కృషి చేయాలని కోరనున్నట్లు పేర్కొన్నారు. న్యాయవాదులు జేఏసీగా ఏర్పడి జిల్లాలో రెండు టీములుగా ఏర్పడి కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. సామాన్య ప్రజలకు నష్టం చేకూర్చే ఈ చట్టాన్ని రద్దు చేసేందుకు ప్రజాసంఘాలు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, ముందుకొచ్చి పోరాడాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఈ నూతన చట్టం వలన ప్రజలకు అనేక సమస్యలు ఏర్పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. భూ యజమాని హక్కులను నిర్ధారించే అధికారాన్ని న్యాయస్థానాలకు కాకుండా రెవెన్యూ అధికారులకు అప్పగిస్తూ చట్టం చేయడం వలన సామాన్య ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. రాజకీయ పలుకుబడి ఒత్తిళ్ళతో నిజమైన హక్కుదారుడుకి అన్యాయం జరిగి భూములు అన్యాక్రాంతం జరిగే ప్రమాదం ఉందని అన్నారు. సామాన్య ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. నూతన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను ప్రజా వ్యతిరేక చట్టమన్నరు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి చట్టాన్ని రద్దు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం మల్లికార్జునరావు, ఉపాధ్యక్షులు రమేష్, కార్యదర్శి పవన్ కుమార్, సీనియర్ న్యాయవాదులు హరికృష్ణ, పేటూరి మురళీకృష్ణ , కె.వి లక్ష్మీనారాయణ, బి.వి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఉచిత గ్యాస్ పంపిణీ చేస్తున్న మోడీ ప్రభుత్వం

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట:దేశంలోని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా అనేక పథకాలను ప్రవేశపెట్టి న ప్రధాన మంత్రి మోడీ మహిళల కళ్ళల్లో నీళ్లు చూడ లేక పేదవారికి ఉచితంగా గ్యాస్ పంపిణీ చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు నియోజక వర్గం ఇంచార్జ్ మల్లికార్జునరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని గుమ్మర్లపాడు జమవరం గ్రామాలలో వికసిత భారత్ సంకల్పయాత్ర గ్రామసభల్లో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొదుపు సభ్యులకు ఉమెన్ ఎంటర్ప్రైజెస్ ద్వారా పది లక్షల చెక్కులు అందజేశారు .ఈ కార్యక్రమంలో ఎల్డిఎం ప్రదీప్, ఏజీఎం రవి సింగ్, కెనరా బ్యాంక్ ఆర్ఎం రవి సింగ్, కార్యాలయ అధికారి హుస్సేన్ అయ్య, సర్పంచ్ దొరసానమ్మ, ఏపిఎం సతీష్, బిజెపి మండల మాజీ అధ్యక్షులు మోహన్, ఈవో పిఆర్ డి భరత్, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు నజీర్ ,బిజెపి నాయకులు వీరబ్రహ్మం, పొదుపు మహిళలు ,ఐసిడిఎస్ సూపర్వైజర్లు విజయలక్ష్మిపాల్గొన్నారు.

రెడ్ క్రాస్ తుఫాన్ బాధితులకు చేయూత

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ వారు నెల్లూరు రామమూర్తి నగర్ 45 వ డివిజన్లోని ఎస్టీ కాలనీలో ఇటీవల సంభవించిన తుఫాను వల్ల సర్వం కోల్పోయిన బాదితులకు నిత్యావసర వస్తువులు, టార్పాలిన్ పట్టలు, వంట పాత్రలను నెల్లూరు రెడ్ క్రాస్ చైర్మన్ పర్వతిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చే అందజేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ మాట్లాడుతూ ఇప్పటికే నెల్లూరులో మిచాంగు తుఫాను బాధితులకు రెడ్ క్రాస్ మొదటి నుంచి సేవలందిస్తుందని వరదల్లో చిక్కుకున్న నిరా శ్రయులకి నేలమట్టమైన ఇళ్లకు రెడ్ క్రాస్ నెల్లూరు జిల్లా శాఖ వారు టార్పాలిన్ పట్టలు, దుప్పట్లు, వంట సామ్రాగ్రీ, మొదలగునవి అందజేశామని తెలిపారు. ఎలాంటి విపత్తు సమయంలో బాదితులకు ఎప్పుడు అండగా రెడ్ క్రాస్ నెల్లూరు జిల్లా శాఖ ముందుంటుంది అని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కోశాధికారి సురేష్ కుమార్ జైన్ మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్ర ప్రసాద్, మలిరెడ్డి కోటా రెడ్డి, యడవలి సురేష్, నేతాజీ సుబ్బారెడ్డి, డిజాస్టర్ కన్వీనర్ టి. భాస్కర్ రెడ్డి, మోర్గ కన్వీనర్ సాయిరాం, గాంధీ ఆశ్రమం కో-కన్వీనర్ యన్. రవీంద్ర రెడ్డి, కరీముల్లా, జితేంద్ర రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరాభవన్లో సోనియమ్మ జన్మదిన సంబరాలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :అఖిలభారత జాతీయ కాంగ్రెస్ పార్టీ చైర్పర్సన్ సోనియా గాంధీ జన్మదిన సంధర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆస్తుల పరిరక్షణ కమిటీ చైర్మన్,నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు.దేవకుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా నెల్లూరు జిల్లా స్థానిక ఇందిరాభవన్లో సోనియమ్మ జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగాజిల్లా డీసీసీ అధ్యక్షులు చేవూరు. దేవకుమార్ రెడ్డి మాట్లాడుతూ నిస్వార్ధానికి, ప్రతిరూపం మన్నారు. దేశ ప్రజల సమగ్రతను అభివృద్ధిని నిత్యం ఆకాక్షిస్తూ ఎంతో ఓర్పు నేర్పుతో కాంగ్రెస్ పార్టీ ద్వారా అటు దేశ రాజకీయాల్లో ఇటు సమాజ సేవలో తనకంటూ ఒక ప్రత్యేకతను సంపాదించుకొని ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీని ఇందిరమ్మ ఆశయ సాధన దిశగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ

నాయకులు సభ్యుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులుసీ.వీ.శేషారెడ్డి,ఉడతా.వెంకట్రావు,డీసీసీ ఉపాధ్యక్షుడు తలారి.బాల సుధాకర్,నగర అధ్యక్షులు షేక్.ఫయాజ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు ఏటూరి.శ్రీనివాసులు రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కొండా.అనిల్ కుమార్,యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పప్పర్తి.గణేష్ బాబు,మహిళా అధ్యక్షురాలు అన్నం.లత,మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్.రెహమాన్,షేక్.ఫజులుద్దీన్,నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగిరెడ్డి.రాజేష్ రెడ్డి,పఠాన్.మస్తాన్ బాషా,షేక్. మున్నా,షేక్. రిజ్వానాఅరవదాసు తదితరులు పాల్గొన్నారు.

అంగన్ వాడీ ఖాళీలకు దరఖాస్తు చేసుకోండి -సీడీపీఓ

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆత్మకూరు సీడీపీఓ క్లస్టర్ పరిధిలోని నాలుగు మండలాల్లోని అంగన్ వాడీ కేంద్రాల్లో ఖాళీలకు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీఓ పి సునీలత తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఆత్మకూరు ఐసీడీఎస్ పరిధిలోని చెర్లోయడవల్లిలో అంగన్వాడీ కార్యకర్త 1. చేజర్లలో 1, కంద్రిక కేంద్రంలో 1, నెర్నూరు కేంద్రంలో 1, ఆత్మకూరు మండలం కరటంపాడు కేంద్రంలో 1, నువ్వూరుపాడు గ్రామ కేంద్రంలో 1, సంగం మండలం జంగాల దొరువు కేంద్రంలో 1, జెండాదిబ్బ కేంద్రంలో 1 చొప్పున 8 అంగన్వాడీ సహాయకుల ఖాళీలకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె వివరించారు. శనివారం నుంచి 19వ తేదీ వరకు దరఖాస్తు చేసుకొనేందుకు గడువు ఉందని సీడీపీఓ సునీలత వివరించారు.

టాలెంట్ సెర్చ్ పరీక్ష..జనవరి 10న అపస్మా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-ఆత్మకూరు: విద్యార్థుల టాలెంట్ను గుర్తించి వారి ఉజ్వల భవిష్యత్కు బాటలు వేసే టాలెంట్ సెర్చ్ పరీక్ష పాఠశాల స్థాయిలో జనవరి 10వ తేదీన నిర్వహించనున్నట్లు అపస్మా జిల్లా అధ్యక్షులు ఎన్ శ్రీధర్ పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీనివాస ఇంగ్లీషు మీడియం పాఠశాలలో అపస్మా సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అధ్యక్షుడు శ్రీధర్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా అపస్మా ఆధ్వర్యంలో మనోహర్రెడ్డి మెమోరియల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడు దశల్లో నిర్వహించే ఈ పరీక్ష పాఠశాల స్థాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయిల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి సుమారు 450 మంది విద్యార్థులు పాల్గొనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అపస్మా జిల్లా ట్రెజర్ పి కృష్ణారావు, కార్యవర్గ సభ్యులు జి ప్రభాకర్, సీహెచ్వీ రమణారెడ్డి, ఎస్ రామ్మోహన్ రెడ్డి, వివిధ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత అలవర్చుకోవాలి : డాక్టర్ అస్మా

విశాలాంధ్ర-ఆత్మకూరు : విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను అలవర్చుకోవాలని, అప్పుడే ఎలాంటి వ్యాధులు దరిచేరవని అర్బన్ పీహెచ్ సీ వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఎస్సీ బాలుర, బాలికల వసతిగృహాలతో పాటు బీసీ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. ఆరోగ్యవిద్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందచేశారు. ఆమె వెంట ఎంపీహెచ్ఈఓ ఎస్ సుధాకర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఉన్నారు.

ఉమ్మడి ప్రకాశం టీడీపీ నేతల సమావేశంలో ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఈరోజు ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలతో భేటీ అయ్యారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ, ఓటరు జాబితాల పరిశీలన, ఇతర పార్టీ కార్యక్రమాల గురించి చర్చిం చారు. బాపట్లలో జరిగిన ఈ సమావేశానికి కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు హాజరు అయ్యి పార్టీ కార్యక్రమాల గురించి వివరించారు.

దళిత, గిరిజన వాడలకు తక్షణ తుఫాన్ సాయం అందించాలి

- దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్. మల్లి

విశాలాంధ్ర - కావలి : దళిత, గిరిజన వాడలకు తక్షణం తుఫాన్ సాయం అందించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్. మల్లి డిమాండ్ చేశారు. శనివారం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో శీనా నాయక్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడుతూ ఇటీవల సంభవించిన తుఫాను కారణంగా అనేక మండలాల్లో ఎక్కువగా తీర ప్రాంత గ్రామాల్లో నష్టం ఎక్కువగా జరిగిందన్నారు. తాళ్లపాళెం దళితవాడ, అల్లూరు దళిత, గిరిజన వాడ, సింగపేట గిరిజనవాడ, బోగోలు మండలం రామస్వామి పాలెం, యానాదికాలనీ ఇలా అనేక కాలనీల్లో తుపాను బాధితుల పేర్లు నమోదు చేసుకున్నారే కానీ వారికి ప్రభుత్వం ప్రకటించిన 25 కిలోల బియ్యం, పప్పులు, చింతపండు, ఆయిల్, నగదు ఇస్తామని ఇప్పటికీ ఇవ్వలేదని తెలిపారు. ఇప్పటికీ ఆములూరు యానాది కాలనీ, ఇందుపూరు యానాది కాలనీ, ఇలా అనేక కాలనీలు నీటిలో ఉన్నాయని తెలియచేసారు. కాబట్టి ప్రభుత్వం స్పందించి తుపాను సాయం కోసం ఎదురు చూస్తున్న బాధితులకు తుపాను ఆర్థిక సాయం. చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముక్కు మోహన్ రావు, జరుగుమల్లి విజయరత్నం, చౌటూరి వెంకటరత్నం, లక్ష్మీనర్సు, చలంచర్ల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

సుదర్శన హోమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు

విశాలాంధ్ర-వల్లేటివారిపాలెం :వలేటివారి పాలెం మండల పరిధిలోని మాలకొండలో కొలు వుదీరి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆల యంలో నరసింహ సుదర్శన హెూమం జరిగింది. ఆలయ పూజారి గౌరీ శంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు , నాగ సత్యలత, కుమార్తెలు అనీషా లక్ష్మి, తనూజలక్ష్మి సుదర్శన హెూమంలో పాల్గొన్నారు. జనార్ధ నరావు కుటుంబ సభ్యులు శనివారం జరిగిన అన్న ప్రసాద కార్యక్రమానికి విరాళాన్ని గతంలోనే అందజేశారు.ఆయన వెంట టిడిపి నాయకుల సోమినేని రవీంద్ర ఉన్నారు.

ఓటరు నమోదు పై అవగాహన

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని పిబిఆర్ విట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఓటర్ రిజిస్ట్రేషన్కు సంబంధించి అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో వికె శీనా నాయక్, మునిసిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ పాల్గొని ఓటు నమోదు, ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో గృహప్రవేశం

విశాలాంధ్ర-లింగ సముద్రం: మండల పరిధిలోని యాఱ్ఱారెడ్డి పాలెం గ్రామ పంచాయతీలో జగనన్న గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ డబ్బు కొట్టు మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఇంటి నిర్మాణ0 పూర్తిచేసుకుని లబ్ధిదారు తిరుమల శెట్టి నాగలక్ష్మి గృహప్రవేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో శేషుబాబు మాట్లాడుతూ పేదెంటి కలలో నిజం చేస్తూ ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గౌస్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి- సిడిపిఓ

విశాలాంధ్ర-బిట్రగుంట: కావలి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బోగోలు మండలంలోఖాళీగాఉన్న నాలుగుఅంగన్వాడీ ఉద్యోగాలకు అర్హులైన మహిళా అభ్యర్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కావలిప్రాజెక్టు అధికారిసౌజన్య శనివారం ఒకప్రకటనలో తెలిపారు బోగోలుమేజర్ పంచాయతీలోని బృందావనం జనరల్ నాగులవరంఎస్టిఅభ్యర్థులు టీచర్ పోస్టులకు చెంచులక్ష్మీపురం జనరల్ అల్లిమడుగు ఎస్సీ అభ్యర్థులు సహాయకురాళ్లకు ఈనెల 9 నుండి 19వతేదీలోపుఆన్లైన్లో దరఖాస్తుచేసుకోవాలన్నారు అభ్యర్థులు పదవతరగతిపాసై ఉండడంతోపాటు 01- 7- 2023 నాటికి 21 నుండి 35 సంవత్సరాల లోపు వారై ఉండి స్థానిక వివాహిత మహిళలై ఉండాలన్నారు. ఎస్సీ ఎస్టీ పోస్టులు ఉన్నప్రాంతాలలో అర్హులైన అభ్యర్థులుదరఖాస్తు చేయనప్పుడు అర్హతలలో సడలింపులు ఉంటాయన్నారు.

బాబామందిరంలో కార్తీకమాస వనభోజనాలు

విశాలాంధ్ర-బిట్రగుంట: కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా ఈనెల 11వ తేదీ బోగోలు రాజావీధిలోని శ్రీషిరిడి సాయిబాబామందిరంలోకార్తీక మాసవన భోజనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బచ్చుఅమరా చారిటబుల్ ట్రస్ట్, సాయిబాబా మందిరకమిటీ నిర్వాహకులు డాక్టర్ ఆనందసాగర్ శనివారంఒక ప్రకటనలోతెలిపారు కార్తీకమాసం చివరి సోమవారం రోజునఉదయం వేదగిరిలక్ష్మీనరసింహాచార్యులు వారిచే సామూహిక సత్యనారాయణ వ్రతం మధ్యాహ్నం ఆలయప్రాంగణంలోవనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు.

గోనుపల్లి పాఠశాలకు జగనన్న వంటపాత్రలు -రవీంద్రారెడ్డి

విశాలాంధ్ర - రాపూరు : గోనుపల్లి గ్రామ గవర్నమెంట్ హైస్కూల్లో జగనన్న వంట పాత్రలు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేంద్ర కుమార్ తెలియజేసారు. ఈ కార్యక్రమమంలో మండల ప్రముఖులు గోను పల్లి గ్రామ స్థానికులు సీనియర్ వైఎస్ఆర్సిపినాయకులు,మండల వ్యవసాయ మండలి చైర్మన్, పెంచలకోనదేవస్థాన పాలకమండలి మాజీ చెర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి ప్రత్యక్ష పర్యేక్షణలో నిర్వహించారు. నెల్లూరు రవీంద్రారెడ్డి మాట్లాడుతు పాఠశాలలకు జగనన్న వంట పత్రాల పంపిణి కార్యక్రమంలో బాగంగా గోనుపల్లి పాఠశాలకుశుక్రవారంముఖ్యఅతిథు లుగా నెల్లూరు మూలపేట శివా లయం మాజీచైర్మన్ అల్తురుగిరీష్ రెడ్డి,నెల్లూరు కాంట్రాక్టర్శ్యాం సుందర్రెడ్డిపాఠశాల కు పాత్రలు అందజెసారన్నారు. ఈసందర్భంగా నెల్లూరు శివాలయం మాజీ చెర్మన్ అల్తూరు గిరీష్ రెడ్డి, కాంట్రాక్టర్ శ్యామ్ సుందర రెడ్డిలు మరమత్తులు వున్న పాఠశాల పంక్షన్ హాల్ను , సరస్వతి విగ్ర హన్ని త్వరితిగతిన ఏర్పాటు చేయిస్తామని తెలియ జెయడంతో వారికి పాఠశాల తరుపున కృతజ్ఞతలు తెలియజెసారు. వీరితో పాటు నెల్లూరు రవీం ద్రారెడ్డి,పెంచలకోన దేవస్థా న అసిస్టెంట్ కమిషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి,గోనుపల్లి మాజీ సర్పంచ్ నెల్లూరు శివ కుమా ర్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.గోనుపల్లి గ్రామంలోనే ప్రభుత్వ జూనియ ర్ కళాశాల ను ఏర్పాటు చేసేం దుకు ప్రయత్నాలు చేస్తామని తెలిపారు.

దక్షిణకాలువ ద్వారా నీటిని విడుదల చేయించండి

ఎమ్మెల్యేకు చేజర్ల ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి విజ్ఞప్తి

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు:ఆత్మకూరు నియోజకవర్గం చేజర్ల మండల రైతాంగం కోసం సోమశిల జలాశయం నుంచి దక్షిణకాలువ ద్వారా నీటిని విడుదల చేయించాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డిని చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి చేజర్ల మండల రైతాంగం, నాయకులతో కలసి విన్నవించారు. నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. చేజర్ల మండల వ్యాప్తంగా రైతులు నారుమడులు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, వర్షాలకు కొందరు రైతులు నారుమడులు వేసుకుంటున్నారని, ఈ సమయంలో దక్షిణకాలువ ద్వారా నీటిని విడుదల చేయిస్తే రైతులకు సౌలభ్యంగా ఉంటుందని ఎమ్మెల్యేకు వివరించారు.

నిరాశ్రయులకు రెడ్ క్రాస్ చేయూత- పర్వత రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :నెల్లూరులో మిచాంగు తుఫాను లో సర్వం కోల్పోయిన బాధితులకు నెల్లూరు రెడ్ క్రాస్ నిత్యావసర వస్తువులు, టార్పాలిన్ పట్టలు, వంట పాత్రలు అందజేశారు. ఈసందర్భంగా చైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ మండలం దేవరపాలెంలో కొండల మీద నివసించే గిరిజన కుటుంబాలు మిచాంగు తుఫాను కారణంగా నిరాశ్రయులయ్యారు. వీరికి నిత్యవసర వస్తువులు, టార్పాలిన్ పట్టలు, వంట పాత్రలు, బెడ్ షీట్స్ను నెల్లూరు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అందజేశామన్నారు. నెల్లూరులో మిచాంగు తుఫాను బాధితులకు రెడ్ క్రాస్ మొదటి నుంచి సేవలందిస్తుంది. మిచ్చాంగా తుఫాను బాధితులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలోమూడురోజులపాటు ఇందిరమ్మ కాలనీ వైఎస్ఆర్ కాలనీ, సుందరయ్యకాలనీ, గాంధీ గిరిజన కాలనీ,రాజీవ్ గృహకల్ప,ఆర్టీసీ బస్టాండ్, ప్రభుత్వ ప్రధాన వైద్యశాల ప్రాంతాలలో తుఫాను బాధితులకు ఆహారప్యాకెట్లు మంచినీరు అందజేశామని తెలిపారు. అలాగే తుఫాను కారణంగా నిరాశ్రయులు అయిన వారిని ఆదుకునేందుకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో శుక్రవారంనెల్లూరు నరసింహకొండలోని దేవరపాలెంలో గిరిజన కుటుంబాలను గుర్తించి, వారందరికి టార్పాలిన్ పట్టలు, వంట పాత్రలునిత్యవసర వస్తువులు,బెడ్ షీట్స్అందజేశామని తెలిపారు. తుఫాన్ కారణంగా ఇబ్బందులు పడుతున్న మరోమూడుప్రాంతాలనుగుర్తించామనిత్వరలో వారందరికీ కూడా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు, టార్పాలిన్ పట్టలు వంట పాత్రలు పంపిణీ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ సురేష్ కుమార్ జైన్ ,మేనేజింగ్ కమిటీ సభ్యులు గునుపాటి ప్రసాద్ రెడ్డి మలిరెడ్డికోటారెడ్డి,నేతాజీసుబ్బారెడ్డి, యడవల్లి సురేష్, దాసరి రాజేంద్ర ప్రసాద్, జనార్ధన్ రాజు, కన్వీనర్లు భాస్కర్ రెడ్డి, సాయిరాం రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీఉద్యోగాలకుదరఖాస్తులు స్వీకరణ

విశాలాంధ్ర-ఉలవపాడు : ఉలవపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టుపరిధిలోని గుడ్లూరు, లింగసముద్రం,ఉలవపాడు మండలంలోఖాళీగాఉన్న మూడు అంగన్వాడీఉద్యోగాలకుఅర్హులైన మహిళాఅభ్యర్థులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఉలవపాడు ప్రాజెక్టు అధికారి విజయ కుమారి శనివారంఒకప్రకటనలోతెలిపారు .ఉలవపాడులోని ఉన్న అంగన్వాడీ కేంద్రం 2 ఉన్న సహాయకులు కొరకు జనరల్ అభ్యర్థులు ఈనెల 9 నుండి 19వతేదీలోపుఆన్లైన్లో దరఖాస్తుచేసుకోవాలన్నారు. అభ్యర్థులుపదవతరగతిపాసై ఉండడంతోపాటు 01- 7- 2023 నాటికి 21 నుండి 35 సంవత్సరాల లోపువారైఉండి స్థానిక వివాహిత మహిళలై ఉండాలన్నారు.ఎస్సీ ఎస్టీ పోస్టులుఉన్న ప్రాంతాలలోఅర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేయనప్పుడు అర్హతలలో సడలింపులు ఉంటాయన్నారు.

విఆర్వో బిఎల్ ఓలపై ఎన్నికల అధికారి అసహనం

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు మండల విఆర్వోలు ఏఈ ఆర్వో లు బిఎల్ఓ లపై ఎన్నికల అధికారి ఓబులేసు అసహనం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మనుబోలు రెవెన్యూ కార్యాలయానికి వి చ్చేశారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఓటర్ల చేర్పులు మార్పుల కొరకు ఈరోజు చివరి తేదీ కావడంతో వీఆర్వోలు బిఎల్ ఓలకు పలు సూచనలు సలహాలు చేసేందుకు విచ్చేసామని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎక్కడ పెండింగ్ లేకుండా ఓటర్ల జాబితాను సిద్ధం చేసేందుకు కృషి చేస్తున్నాం అన్నారు. మనుబోలు మండలంలో ఓటర్ల జాబితా వీఆర్వోలు బిఎల్వోలు అంగన్వాడి సూపర్వైజర్ల పనితీరు ఉదాసీనంగా ఉందని అన్నారు. దీనిపై వారికి దిశా నిర్దేశం చేశామన్నారు. చివరి రోజు కావడంతో ఓటర్లు ఫామ్ సెవెన్, ఫామ్ 8 ,తదితర విషయాలపై రెవెన్యూ సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, బిఎల్వోలు అంగన్వాడి సూపర్వైజర్లు ఉన్నారు.

ఘనంగా సోనియా గాంధీ జయంతి

విశాలాంధ్ర- ఉదయగిరి : స్థానిక పట్టణం లోని మీడియా పాయింట్ వద్ద మాజీ యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దుద్దుకూరి రమేష్ నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశ మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీ సంస్కరణ తరహాలోనే సోనియా గాంధీ కూడా యూపీఏ చైర్ పర్సన్ గా దేశంలో అనేక సంస్కరణలు చేపట్టారని అన్నారు దేశంలో సుస్థిర పాలనకు అన్ని పార్టీలను ఏకతాటిపై నడిపారని రానున్న ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని జోసెంబలికారు తెలంగాణ లో కాంగ్రెస్ విజయం ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యకర్తల్లో కూడా జోష్ని నింపిందని అన్నారు ఆంధ్రప్రదేశ్లో కూడా రానున్న సావిత్రి ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తామని తెలిపారు మొదటిగా కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సత్తెనపల్లి బాలయ్య సీతారామపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కానాల హజ్రతయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతర్జాతీయఅవినీతి వ్యతిరేక దినం

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు:అవినీతి అనేదిఒక భయంకరమైనకాన్సర్ లాంటిదనిజిల్లాఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ చీదరాల చెన్నయ్య పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నెల్లూరు రూరల్ శ్రామిక నగర్ లోని ఎస్వీఎస్ హైస్కూల్ నందు అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం సందర్భంగా విద్యార్థులకు"అవినీతిఅంతంమన పంతం - అవగాహన సదస్సు" జరిగింది. ఈకార్యక్రమంలో పినాకినియూత్ వెల్ఫేర్అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు, స్కూల్ కరెస్పాండెంట్ పి.వి.రెడ్డి, అసోసియేషన్ గౌరవాధ్యక్షులు టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జగనన్నను ఆశీర్వదించండి

విశాలాంధ్ర-ఉదయగిరి : ఆంధ్ర ప్రదేశ్లో సంక్షేమం అభివృద్ధి పరుగులు పెట్టించే దమ్ము ధైర్యం ఉన్న ఏకైక ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గానుగుంటపల్లి ఓబుల్ రెడ్డి (సీఎం) పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బిట్ టు సచివాలయ పరిధిలో జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమం గ్రామపంచాయతీ సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో బిట్టు 2 ఎంపీటీసీ షేక్ పెద్ద మస్తానీ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్ భక్తి డైరెక్టర్ గడాల్సి ఎస్థాన్ షావుకార్ ఎంఏ రియాజ్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు -డీఎస్పీ

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ ఎన్ కోటారెడ్డి అన్నారు. తన కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పోలీస్ డివిజన్లోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో ప్రత్యేక దృష్టితో నేరాలను అరికట్టేందుకు నిఘా టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గంజాయి, తదితర మత్తు పదార్థాలను సరఫరా చేసినా, కలిగి ఉన్నా కఠిన చర్యలు తప్పవన్నారు.

నేడు పురుషుల చాంపియన్ షిప్ పోటీల ఎంపికలు

విశాలాంధ్ర-ఆత్మకూరు:హర్యానాలో జరగనున్న 41వ సీనియర్ జాతీయ పురుషుల చాంపియన్షిప్ ఆంధ్రప్రదేశ్ జట్టు పాల్గొనేందుకు ఎంపికల ప్రక్రియ ఆదివారం నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడల సంఘం కార్యదర్శి పీఈటీ తిరుపతయ్య తెలిపారు. జిల్లా నెట్బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి అడ్రక్ కమిటీ నిర్వహించే ఈ ఎంపికలు ఆత్మకూరుప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో జరగనున్నట్లు తెలిపారు. నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల క్రీడాకారుల కోసం ఎంపికలు నిర్వహిస్తారన్నారు. పోటీల్లో పాల్గొనేవారు తప్పనిసరిగా ఆధార్కార్డు వెంట తీసుకొని రావాలని తెలిపారు. మిగిలిన వివరాల కోసం 80086 85873 నంబరులో సంప్రదించాలని పీఈటీ తిరుపతయ్య వివరించారు.

పశువులప్రాణాలు ముఖ్యమే : మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: పొదలకూరు మండలం కొత్త కంభాలపల్లి గ్రామంలో శనివారం మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పాడి రైతులకు ఉచిత పశు దాణాను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్‌లో ప్రాణ నష్టంతో పాటు పశునష్టం సైతం లేకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రభుత్వానికి మనుషుల ప్రాణాలతో పాటు పశువులు, గొర్రెలు వంటి మూగజీవాల ప్రాణాలు సైతం ముఖ్యమన్నారు. అందుకనే పశువులకు అవసరమైన వైద్య సహాయం అందించి, వ్యాక్సినేషన్ కార్యక్రమం కూడా చేపట్టామన్నారు. 60 మెట్రిక్ టన్నుల పశు దాణాను ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ మహేశ్వరుడు, స్థానిక అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర పరిస్థితుల మార్పు కోసం చంద్రబాబు అవసరం

నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు:నెల్లూరు నగర నియోజకవర్గం వెంకటేశ్వర పురంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం 53, 54 డివిజన్‌ల నాయకులు, బూత్ కన్వీనర్లు, బీఎల్ఏలతో నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఓటర్ నమోదుకు ఆఖరి రోజు కావడంతో ఓటర్ నమోదు పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులకు చంద్రబాబు అవశ్యకత ఉందని, సమాజంలో మార్పు అవసరమని, మార్పు కోసం టీడీపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో సరిదిద్ద లేని విధంగా నష్టంజరిగిందని అందరం కలిసికట్టుగా కష్టపడి పనిచేసి రాక్షస ప్రభుత్వ పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇంఛార్జి జహీర్ బాషా, సుధీర్, సుధాకర్ రెడ్డి, ఇబ్రహీం, ఖాదర్ బాషా, సాజీద్, షమీం, శ్రీను, వాసు తదితరులు పాల్గొన్నారు.

ట్రైనీ కలెక్టర్‌కు అభినందన

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ :నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ నేతృత్వంలో శిక్షణ పూర్తి చేసుకున్న ట్రైనీ కలెక్టర్ సంజనా సింహకు కార్పొరేషన్ కార్యా లయంలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, అన్ని విభాగాల అధికారులు సంజనా సింహకు పుష్ప గుచ్ఛాలు అందజేసి ఆమె ఉన్నతిని ఆకాంక్షించారు.

సింగనపల్లిలో నేతల బస

విశాలాంధ్ర -మర్రిపాడు: మండల పరిధిలోని సింగనపల్లి సచి వాలయం పరిధిలో ఆంధ్ర ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం అనంతరం శాసనసభ్యులు మేకపాటి.విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు రాత్రిపూట గ్రామాల్లో స్థానిక నాయకుల నివాసం లోనే భోజనం బస కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ పథకాలపై లబ్దిదారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనువాసులు నాయుడు,స్థానిక వైసిపి నాయకులు కాశిరెడ్డి,పెగలపాడు వైసీపీ నాయకులు చెవుల.శ్రీనివాసులు,సోషల్ మీడియా నాయకులు ఓంకారం.శివ,స్థానిక సర్పంచ్ రాచాల.గీత,ఎంపీటీసీ కుంటా. సుశీలమ్మ,మండల బీసీ నాయకులు నాగరాజు,జనార్ధన్, బాలు, అయోరయ్య, ఈశ్వరయ్య, రసూల్,సచివాలయ కన్వీనర్లు, గృహసారదులు, వాలంటీర్లు, స్థానిక వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌ది ప్రతిపక్షంలో ఒక మాట.. అధికారంలో మరో మాట

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు సిటీ,వెంకటేశ్వర పురం,జనసేన పార్టీ పతాకా విష్కరణ చేశారు.ఈ సందర్భంగా జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూప్రతిపక్షంలో ఉన్నప్పుడు వరద బాధితులకు కనీసం రూ.5000 ఇవ్వాలని సూచించిన జగన్ ఇప్పుడు కేవలం రూ.1000 ఇచ్చి చేతులు దులుపుకోవడం చూస్తుంటే ప్రతిపక్ష నాయకుడిగా ఒకలా అధికార పార్టీ నాయకులు ఒకలా ఉన్నాడు జగన్ అనిపిస్తుందన్నారు.ఇక ప్రజలు నమ్మే రోజులు లేవు.వెంకటేశ్వర్లు 53 54 డివిజన్ల మధ్య సెంటర్‌లో జనసేననాయకులు ప్రభాకర్ చే పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందని కిషోర్ తెలిపారు. ఉద్యోగస్తుల పిఆర్సి విషయంలో కానీ,విద్యుత్ చార్జీలు తగ్గించే విషయంలో కానీ యువత ఉపాధికి జాబ్ క్యాలెండర్ విషయంలో కానీ, రోడ్ల విషయంలో కానీ,అనేక విషయాల్లో మాటతప్పారన్నారు. అప్పుడెట్టుంది నెల్లూరు ఇప్పుడెట్లుంది అని చూస్తే... అభివృద్ధికి దూరంగా యధా స్థానంలో ఉందని విమర్శించారు. నెల్లూరు సిటీలో నాలుగు సంవత్సరాల ముందర 365 రోజుల్లో పూర్తి చేస్తానని కౌంట్ డౌన్ పెట్టి ముత్తుకూరు సర్కిల్‌లో ఫ్లైఓవర్ బ్రిడ్జ్ ఏట్టకేలకు నాలుగు సంవత్సరాలకి పూర్తయినప్పటికీ.కింద రోడ్డు అంతా చిద్రమై ట్రాఫిక్ కి ఇబ్బంది కరంగా ఉంది.అదే విధంగా నెల్లూరు రూరల్ లోగ్రామాలకు అన్నిటికి ముఖ్యమార్గమైన పొట్టే పాలెం కలుజు వద్ద చిన్న బ్రిడ్జినిర్మాణం కినోచుకోక ఇబ్బందికరంగా ఉందన్నారు.వాడవాడలా జనసేన జెండా ఏర్పాటు చేసి మద్దతు

దారులను ఏకం చేసి ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకుమా వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు,చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏటూరి రవికుమార్,జనసేన జిల్లా అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి,వెంకటేశ్వరపురం నాయకులు కుక్క ప్రభాకర్,జన సేన సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,కాకు మురళీ రెడ్డి,జిల్లా కార్యదర్శిగుడిహరి రెడ్డి,వీర మహిళలు నాగరత్నం,రేణుక, నగర కార్యదర్శి హైమావతి,కృష్ణవేణి,వరుణ్ తేజ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ గుర్రం కిషోర్,5వ డివిజన్ నాయకులుమోష,ప్రశాంత్ గౌడ్, శ్రీను, కార్తీక్, మౌనేష్, హేమచంద్ర యాదవ్,టీడీపీ నేతలు అషిక్, సుబ్బారాయుడు,శ్రీనివాసు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారికి జరిమానా విధించిన కమిషనర్

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని పాతవూరు శివాలయం వీధిలోని పార్వతి జనరల్ స్టోర్స్‌కు మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ శనివారం రూ.2వేలు జరిమానా విధించారు. షాపులో వున్న వ్యర్థాలను మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు అందజేయకుండా వారి షాపులో ఉన్న చెత్తను రోడ్డుపై వేసి ఉండటం గమనించిన కమిషనర్ షాపుకు జరిమానా విధించారు. పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు రోడ్లపై చెత్తను వేయకుండా పురపాలక పారిశుద్ధ్య సిబ్బందికి చెత్తను అందజేయాలని కోరారు.

ఒంటరి మహిళకు నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని 3వ వార్డుకు చెందిన ఒంటరి అభాగ్య, వృద్ధ మహిళ పైడా సుశీలకు శ్రీ సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహృదయ ఫౌండేషన్ (యుయస్.) సహకారంతో శనివారం రూ. 10,000 విలువ చేసే సుమారు ఆరు నెలలకి సరిపడా నిత్యావసర సరుకులు, బియ్యం, అన్ని రకాల పప్పులు, నూనె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి లుగా హాజరైన కాంద్ర చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాంద్ర సతీష్ నాయుడు, హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ వ్యవస్థాపకులువి.యమ్. యన్. ఆర్. మాలిచేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. అభాగ్యులైన మహిళలకు శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ మాధవి అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా సతీష్ నాయుడు కొనియాడారు. మహిళలకు ఉపాధి శిక్షణ అవకాశాలు కల్పిస్తూనే, మరోవైపు అర్హులైన వారికి నిత్యావసర వస్తువులు, ఇతర మౌళిక సదుపాయాలు పలు సంస్థల సౌజన్యంతో అందించడం అభినందనీయమన్నారు.హెల్పింగ్ హ్యాండ్స్ మాలి మాట్లాడుతూ గత అయిదేళ్లుగా ఎంతోమంది మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందించడమే కాక, పేద మహిళలకు కుట్టు మిషన్ లు కూడా అందించారని అభినందించారు. అమెరికా లోని సహృదయ ఫౌండేషన్ సహకారంతోనిత్యావసర వస్తువులను అందించడం తన అదృష్టమని శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు పద్మ, రసూల్ ఖాన్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పీఎం కిసాన్‌తో రైతులకు భరోసా :సర్పంచ్ రావిప్రసాద్

విశాలాంధ్ర-జలదంకి: పీఎం కిసాన్ తో రైతులకు భరోసా ఉంటుందని ప్రతి సంవత్సరం 6000 రైతుల ఖాతాలలో జమ అవుతున్నాయని కేశవరం సర్పంచ్ రావిప్రసాద్ అన్నారు. అయితే కేశవరం పంచాయతీ పరిధిలో కొంతమంది రైతులకు పిఎం కిసాన్ నిధులు వారి ఖాతాలలో జమ కావడం లేదని ఈ విషయంపై వ్యవసాయ అధికారులు దృష్టి సారించాలన్నారు. రెండు మూడు సంవత్సరాలుగా పీఎం కిసాన్ వస్తున్న రైతులు కొందరికి నగదు జమ కాలేదన్నారు. స్పందించిన వ్యవసాయ అధికారిని శైలజ రైతులు ఈ కే వై సీ చేయించు కోకపోవడం వలన కూడ ఇలాంటి పరిస్థితి వచ్చి ఉండవచ్చని, సంబంధిత రైతులు వారి బ్యాంక్ అకౌంట్ ఆధార్ కార్డు పాస్ పుస్తకంతో వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించా లన్నారు. శనివారం తిమ్మసముద్రం గ్రామంలోని సచివాలయ ఆవరణలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం సర్పంచ్ రావిప్రసాద్ అధ్యక్షతన జరిగింది. బిజెపి జిల్లా కార్యదర్శి మారెళ్ళ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో ప్రజలకు అవసరమైన పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు.చోడవరంలో జరిగిన భారత్ సంకల్పయాత్ర సర్పంచ్ వల్లంరెడ్డి సుబ్బమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి యువనేత వడ్డే శ్రీనాథ్ రెడ్డి, కేశవరం మాజీ సర్పంచ్ లేటి సుధీర్, పొట్లూరు మాలాద్రి, వార్డు సభ్యులు చుండూరు రాధాకృష్ణ, గద్దగుంట రవి యాదవ్, చోడవరం నాయకులు వల్లంరెడ్డి నరసారెడ్డి, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

అంగన్వాడీఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి: సిడిపిఓ

విశాలాంధ్ర -మనుబోలు: శ్రీ శిశు సంక్షేమశాఖ వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అక్కంపేట (బీసీ) కోదండరాంపురం(జనరల్) కొలనుకుదురు(హెచ్ డబ్ల్యు) వెంకన్నపాలెం హెల్పర్ మండలంలో ఖాళీగాఉన్న మూడు అంగన్వాడీఉద్యోగాలకు ఒక ఆయాకు అర్హులైన మహిళాఅభ్యర్థులు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని వెంకటాచలంప్రాజెక్టు అధికారి విజ యలక్ష్మి శనివారం ఒకప్రకటనలోతెలిపారు. వెంకన్నపాలెం లోని ఉన్న అంగన్వాడీ కేంద్రం ఉన్న సహాయకులు కొరకు జనరల్ అభ్యర్థులు ఈనెల 9 నుండి 19వతేదీలోపుఆన్లైన్లో దరఖాస్తుచేసుకోవాలన్నారు. అభ్యర్థులు పదవతరగతిపాసై ఉండడంతోపాటు 01- 7- 2023 నాటికి 21 నుండి 35 సంవత్సరాల లోపువారైఉండి స్థానిక వివాహిత మహిళలైఉండాలన్నారు. ఎస్సీ ఎస్టీ పోస్టులు ఉన్నప్రాంతాలలో అర్హులైనఅభ్యర్థులుదరఖాస్తు చేయనప్పుడు అర్హతలలో సడలింపులుఉంటాయన్నారు.

తెగచర్ల గ్రామంలో పల్లెనిద్ర..

బాబు ఘూరిటి భవిషత్ గ్యా రంటీ-టిడిపి

విశాలాంధ్ర -రాపూరు : మండలంలోని తెగచర్ల గ్రామంలో పల్లె నిద్ర బాబు ఘూరిటీభవి ష్యత్తు గ్యారెంటీ అంటుప్రజల్లోకి దూసుకు పోతున్న మాజీ ఎమ్మెల్యే కురుగుండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికి తిరిగి 2024 ఎలక్షన్లో తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుప్రవేశపెట్టినపథకాలు ప్రజలకు వివరించిన మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఈ సందర్భంగా కురుగొండ్ల మాట్లాడుతూ రాపూరు మండలంలోని తెగచర్ల గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ వేసి న రోడ్లు మాత్రమే కనిపిస్తున్నాయని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో తట్టడి మట్టి కూడా వేసిన పాపాలు పోలేదని ఆయన మండిపడ్డారు. అలాగే పల్లె నిద్ర అనే కార్యక్రమం శుక్ర వారం నుంచి ఎలక్షన్ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతాయని ఆయన చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో ఏ డు సంవత్సరాలు క్రితం తెలుగుదేశం వేసిన ట్యూబ్ లైట్లు తప్ప ఈదుల్లో వేరే లైటు కని పించడం లేదన్నారు. 2024 ఎలక్షన్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలియ జేసారు. జన సేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కలయికతో వైయస్సార్ కాంగ్రెస్

పార్టీకి ఒక్క డిపాజిట్లు కూడా రావు అన్ని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండల అధ్యక్షులు దందోలు వెంకటే శ్వర్లు రెడ్డి, తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండ్లపూడి రాఘవరెడ్డి, తెగచర్ల పంచాయతీ అధ్యక్షులు సాంబ శివారెడ్డి, రాష్ట్ర ఎస్సీసెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పచ్చిగల రత్నయ్య, మండల మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, కెవికె ప్రసాద్, ముర్గయ్య, గంగాధర్, చంద్రా రెడ్డి, రామచంద్ర నాయుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.